


# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290








ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 115 ఆదివారం 23 - 08 - 2026 పేజీలు : 08 వెల : 4


### లండన్ కేంబ్రిడ్జ్ వర్సిటీని సందర్శించిన

# సీఎం రేవంత్‌రెడ్డి బృందం

- కేంబ్రిడ్జ్ వర్సిటీని సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి
- విద్య, పరిశోధనల్లో భాగస్వామ్యంపై చర్చ
- విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యంపై కేంబ్రిడ్జ్ ప్రతినిధులతో చర్చ
- హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టాలని కోరిన సీఎం బృందం



**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 22 :** లండన్‌లోని ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ వర్సిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. విద్య, పరిశోధన రంగాల్లో భాగసావ్యమ్యంపై కేంబ్రిడ్జ్ ప్రతినిధులతో సీఎం చర్చించారు. హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టాలని కోరారు. యువపారిశ్రామికవేత్తలకు ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పష్టమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఇరువర్గాలు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు రామకృష్ణారావు, ప్రత్యేక సీఎస్ జయేశ్ రంజన్‌లు హాజరయ్యారు. మరోవైపు సీఎం రేవంత్ పర్యటనకు కేంద్రం నో చెప్పడాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుపట్టారు.లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు లండన్‌లోని లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగం ఆసక్తి చూపింది. భాగస్వామ్య ఒప్పందం చేసుకునేందుకు లివర్‌పూల్ ప్రతినిధి బృందం అక్టోబర్‌లో హైదరాబాద్ రానుంది. లండన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన సుసాన్ ఫిన్నెగాన్, నూలా గల్లాఘర్, లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన పలువురు - మిగతా 2 లో



# అక్రమ భవనాలన్నీ కూల్చేస్తాం

- హైడ్రా కమిషనర్
- గచ్చిబౌలిలో ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరి మృతి
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన కమిషనర్ రంగనాథ్
- అంజయ్యనగర్‌లోని అక్రమ కట్టడాలన్నింటినీ కూల్చేస్తామని ప్రకటన
- సెట్‌బ్యాక్‌లు లేని భవనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని వెల్లడి

**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 22 :** హైదరాబాద్ గచ్చిబౌలిలోని అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన నేపథ్యంలో 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్ శనివారం ఘటనా స్థలాన్ని సందర్శించి - మిగతా 2 లో

### సీఎం రేవంత్‌రెడ్డికి కొండా సురేఖ

# క్షమాపణ చెప్పాలి



- కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు డిమాండ్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కొండ సుష్మిత విమర్శలు
- ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- క్రమశిక్షణా కమిటీ వారిపై సరైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సభ్యుల విజ్ఞప్తి

**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 22 :** సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె సుష్మిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చకు దారి తీశాయి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డికి కొండా - మిగతా 2 లో

# కాలిఫోర్నియాలో దీపావళికి అధికారిక గుర్తింపు

- అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం
- అమెరికాలో భారతీయ పండుగకు గౌరవం.. దీపావళిని గుర్తించిన కాలిఫోర్నియా
- భారత సంతతి సభ్యులు దర్శన పటేల్, యష్ కల్రా చొరవతో తీర్మానానికి రూపకల్పన
- ప్రవాస భారతీయులకు, వారి సంస్కృతికి ఇది గొప్ప గౌరవమని హర్షం
- హిందూ, సిక్కు, బౌద్ధ, జైన సమాజాలకు దీపావళి ప్రాముఖ్యతను తీర్మానంలో ప్రస్తావన



**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 22 :** అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో దీపావళి పండుగకు అధికారిక గుర్తింపు లభించింది. ఈ మేరకు కాలిఫోర్నియా రాష్ట్ర అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. కాలిఫోర్నియా రాష్ట్రంలోనూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయులు, - మిగతా 2 లో

# 48 మందికి జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలు



- సెప్టెంబర్ 5న ప్రదానం చేయనున్న రాష్ట్రపతి
- అవార్డు గ్రహీతల జాబితాలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఉపాధ్యాయులు
- సెప్టెంబర్ 5న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో పురస్కారాలను ప్రదానం చేయనున్న రాష్ట్రపతి

**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 22 :** పాఠశాల విద్య, అక్షరాస్యతకు చేసిన సేవలకు గుర్తింపుగా 48 మంది ఉపాధ్యాయులకు ప్రభుత్వం శుక్రవారం జాతీయ ఉపాధ్యాయ అవార్డులు 2026ను ప్రకటించింది. అవార్డు గ్రహీతల జాబితాలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఉపాధ్యాయులతో పాటు కేంద్రీయ విద్యాలయ - మిగతా 2 లో

# విశాఖ వేదికగా బ్రిక్స్ దేశాల సదస్సు



- తోట్లకొండను సందర్శించిన బ్రిక్స్ ప్రతినిధులు
- భారత్ అధ్యక్షతన విశాఖలో బ్రిక్స్ యువజన, క్రీడా మంత్రుల సమావేశాలు
- మొత్తం 11 సభ్య దేశాల ప్రతినిధుల హాజరు
- యువజన సాధికారత, క్రీడల్లో సహకారంపై ప్రధానంగా చర్చ
- ఏపీ సీఎం చంద్రబాబుతోనూ భేటీ కానున్న ప్రతినిధులు

**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 22 :** భారత్ అధ్యక్షతన జరుగుతున్న 2026 బ్రిక్స్ సదస్సులో భాగంగా సాగర నగరం విశాఖపట్నం కీలక సమావేశాలకు ఆతిథ్యం ఇస్తోంది. ఇవాళ, రేపు తేదీల్లో బ్రిక్స్ యువజన వ్యవహారాల మంత్రుల సమావేశం, క్రీడా మంత్రుల సమావేశం ఇక్కడ జరుగుతున్నాయి. బ్రెజిల్, చైనా, ఈజిప్ట్, - మిగతా 2 లో


2 లో

# సెప్టెంబర్ 1 నుంచి విమానాశ్రయాల్లో కొత్త రూల్

- ఇకపై అంతా డిజిటల్!
- ఇమ్మిగ్రేషన్ కౌంటర్ల వద్ద ఫిజికల్ బోర్డింగ్ పాస్ తప్పనిసరి కాదు
- డిజిటల్ లేదా ఈ-బోర్డింగ్ పాస్‌తోనే క్లియరెన్స్ పొందవచ్చు
- బోర్డింగ్ పాస్‌పై స్టాంపింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసిన ప్రభుత్వం
- దేశంలోని అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో మార్పులు అమలు


2 లో

# ఫ్రాన్స్‌లో తొలి హిందూ ఆలయం

- భారత్‌లో తయారీ, పారిస్‌లో నిర్మాణం
- ఫ్రాన్స్‌లో మొట్టమొదటి సంప్రదాయ హిందూ దేవాలయ నిర్మాణం పూర్తి
- 13 రోజుల పాటు ఘనంగా 'ఫెస్టివల్ ఆఫ్ కల్చర్' వేడుకలు

# 10,060 పోస్టులతో 'జాబ్ క్యాలెండర్ 2026' విడుదల

- నాలుగు దశల్లో ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో రానున్న నోటిఫికేషన్లు
- ఈ మేరకు జీవో జారీ చేసిన ఆర్థికశాఖ అధికారులు
- ఏపీలో 10,060 పోస్టులతో 'జాబ్ క్యాలెండర్ 2026' విడుదల




**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 22 :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు శుభవార్త వచ్చేసింది. కూటమి ప్రభుత్వం ఇచ్చినమాటను నిలబెట్టుకుంది. శాసనసభలో ప్రకటించినట్లుగానే జాబ్ క్యాలెండర్-2026 విడుదలకు అనువుగా ఆర్థికశాఖ 10,060 పోస్టులను నేరుగా భర్తీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. అభ్యర్థుల సన్నద్ధతను దృష్టిలో ఉంచుకుని నాలుగు దశల్లో ఈ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదలకు పచ్చజెండా ఊపింది. దీంతో 149 గ్రూపు-1 సర్వీసులతోపాటు ఇతర ఖాళీలు కూడా భర్తీ కానున్నాయి.ప్రభుత్వ కొలువుల కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థుల కల సాకారం కాబోతోంది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 10,060 పోస్టుల భర్తీకి ప్రభుత్వం సిద్ధమైంది. అభ్యర్థులు ఒకేసారి గందరగోళానికి గురికాకుండా వారికి సన్నద్ధమయ్యేందుకు తగిన సమయం ఇస్తూ పక్కా ప్రణాళికతో నాలుగు దశల్లో నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించింది. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, శాంతిభద్రతల విభాగాలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చింది. జాబ్ క్యాలెండర్-2026 విడుదలకు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ జీవో నంబర్ 81 జారీ చేశారు. ఏపీపీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్, డీఎస్సీ ద్వారా ఈ పోస్టులు భర్తీ చేసేందుకు ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. నాలుగు దశల్లో ఈ నియామకాలు జరగనున్నాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.మొదటి దశలో ఉన్నత విద్యాశాఖకు చెందిన 1,523 పోస్టులకు - మిగతా 2 లో

### సంస్కరణలు పూర్తయ్యాయి..

# ఇక 100 శాతం ఫలితాలే లక్ష్యం

- మంత్రి నారా లోకేశ్
- విజయనగరం దాసన్నపేటలో క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం
- హాజరైన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ప్రతినెలా క్లస్టర్ స్కూల్ సమావేశాలకు హాజరవుతానని మంత్రి హామీ
- ఈ ఏడాది మరో 3 వేల టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయం
- నైతిక విలువల పెంపునకు ప్రత్యేక పాఠ్యాంశాలు రూపొందించామని వెల్లడి
- ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థను దేశంలోనే నంబర్ వన్ గా నిలుపుతామని ప్రకటన



**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 22 :** రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణల శకం పూర్తయిందని, ఇకపై నూరు శాతం ఫలితాలు సాధించడమే అందరి లక్ష్యం కావాలని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయనగరం దాసన్నపేటలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. - మిగతా 2 లో

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
ఆదివారం 23 - 08 - 2026

# కాలనీ సమస్యలు పరిష్కరించిన బోయపల్లి రాఘవేందర్

## బడంగ్ పేట్ సర్కిల్



**నాదర్గుల్ డివిజన్ ఆగస్టు 22 (వార్త వేకువ) :** గుర్రంగూడలోని అరవింద్ నగర్ కాలనీలో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ దెబ్బతినడం, రోడ్ల పరిస్థితి సరిగా లేకపోవడం, అలాగే కరెంట్ లైట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం వంటి సమస్యలను కాలనీవాసులు ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గారి దృష్టికి తీసుకువచ్చారు.కాలనీవాసులు వివరించిన సమస్యలను సానుకూలంగా విన్న రాఘవేందర్ రెడ్డి గారు వెంటనే స్పందించి, బడంగ్‌పేట్ సర్కిల్-16 ఏఈ గారికి ఫోన్ చేసి డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ సమస్యను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు రెండు రోజుల్లో కాలనీని సందర్శించాలని కోరారు.అదేవిధంగా, కాలనీలోని కరెంట్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు, రోడ్ల సమస్యను కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.రాఘవేందర్ రెడ్డి గారి విజ్ఞప్తికి స్పందించిన ఏఈ గారు రెండు మూడు రోజుల్లో కాలనీని సందర్శించి మ్యాన్‌హోల్స్ మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. ఇతర సమస్యలను కూడా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను తెలియజేయగానే వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గారికి అరవింద్ నగర్ కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కిషన్ రెడ్డి, క్రాంతి, రబ్బాని, నారాయణ రావు, అంజన్, సుబ్రహ్మణ్యం, మధుసూదన్ రెడ్డి, విష్ణువర్ధన్, లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం పట్టణంలో ఆటోలు బంద్‌ను జయప్రదం చేయండి



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (వార్త వేకువ) :** భద్రాచలం టౌన్ ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల23 అర్ధరాత్రి నుంచి 24వ తేదీన నిర్వహించనున్న బంద్‌ను జయప్రదం చేయాలని భద్రాచలం టౌన్ జేఏసీ ప్రెసిడెంట్ మర్మం శంకరన్న పిలుపునిచ్చారుఉచిత బస్సు ప్రయాణం ప్రభావంతో ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అలాగే ఆర్టీసీ ఆటోలుఆటో సర్వీసుల వల్ల ఎదురవుతున్న సమస్యలనుపరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా విధి నిర్వహణలో లేదా ఆటో వృత్తిపై ఆధారపడి జీవిస్తూ మరణించిన ఆటో కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు.ఆటో కార్మికులసమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి కుటుంబాలకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఈనెల23 అర్ధరాత్రి నుంచి 24వ తేదీ బంద్‌కు ఆటో కార్మికులు ప్రజలు సహ కరించి జయప్రదం చేయాలని మర్మం శంకరన్న కోరారుప్రధాన డిమాండ్లు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికులపై పడుతున్న ప్రభావాన్ని,పరిష్కరించాలిఆర్టీసీ ఆటోల వల్ల ఆటో కార్మికులకు, కలుగుతున్న ,ఇబ్బందులనుపరిష్కరించాలిమృతి చెందిన ఆటో కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించాలి.ఆటో కార్మికులసమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.

## శ్రీ సీతారామ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (వార్త వేకువ) :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం, వెంకట్రావు, పరిశీలించారు.ఆలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, సంబంధిత శాఖ అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు సూచి స్తూ, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎమ్మెల్యే తెల్లం, వెంకట్రావు, తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను సమయాను కూలంగా పూర్తి చేయాలని ,దగ్గరుండి, పర్య వేక్షించారు.ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేసి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవో 97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

### విద్యార్థుల హక్కుల కోసం పోరాటం ఆగదు!

### బీఆర్ఎస్ యువజన నాయకుడు గద్దల రామకృష్ణ



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (వార్త వేకువ) :** పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్‌కు నష్టం కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97ను తక్షణమే రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు పట్టణ కేంద్రంలో ప్రధాన సెంటర్ నందు బీఆర్ఎస్ యువజన,విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ,ధర్నా, నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు భారీగా తరలివచ్చారు. ప్రభుత్వం వెంటనే జీవో 97ను రద్దు చేయాలని నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు గద్దల రామకృష్ణ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్‌ను దెబ్బతీసే నిర్ణయాలను ప్రభుత్వం తక్షణమే,ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, అవసరమైతే పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.“విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడొద్దు.. జీవో 97ను వెంటనే రద్దు చేసి న్యాయం చేయాలి” అని గద్దల రామకృష్ణ డిమాండ్ చేశారు.“విద్యార్థుల భవిష్యత్ కోసం ఉద్యమిద్దాం.. జీవో 97 రద్దు,అయ్యే,వరకు,పోరాడుదాం” అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు, పాలిటెక్నిక్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ మోర్చ అధికార ప్రతినిధిగా శ్రావణ్ కుమార్



**బడంగ్ పేట్ ఆగస్టు 22:(వార్త వేకువ ) :** రాష్ట్ర ఎస్సీ మోర్చ అధికార ప్రతినిధిగా శ్రావణ్ కుమార్ నియమితులైనారు. శ్రావణ్ కుమార్ నియమిస్తూ రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు కాంతి కిరణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో రాష్ట ఎస్సీ మోర్చ అధికార ప్రతినిధిగా అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్, నా నియమానికి సహాయ సహకారాలు అందించిన పెద్దలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. పార్టీ నాపై నమ్మకంతో ఇంత పెద్ద పదవి అప్పజెప్పిన పార్టీ పెద్దల నమ్మకాన్ని మమ్ము చేయకుండా పార్టీ అధినాయకం ఆదేశాల మేరకు సూచనలు సలహాలు పాటిస్తూ పార్టీ మరిత అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

## వృద్ధ మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్ట్

### బంగారు ఆభరణాలు స్వాధీనం , మీర్‌పేట్ పోలీసుల వెల్లడి



**బడంగ్ పేట్ ఆగస్టు 22:(వార్త వేకువ) :** మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధ మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి, అతడి నుంచి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు. ఈ నెల 18న సాయంత్రం పంచసున్నీల్ నూల్, శ్రీ నిలయం టౌన్‌షిప్, బడంగ్‌పేట్ పరిధిలో నివసిస్తున్న చింతోజు ప్రకాశమ్మ అలియాస్ కలమ్మ (60)ను గుర్తుతెలియని వ్యక్తి హత్య చేసినట్లు కేసు నమోదైంది. ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, మీర్‌పేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా పోలీసులు సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. ఈ క్రమంలో నిందితుడిగా ప్రకాశ్ మురుగన్ (20)ను గుర్తించారు. తమిళనాడుకు చెందిన అతడు ప్రస్తుతం బడంగ్‌పేట్, బాలాపూర్ మండల పరిధిలో నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వృద్ధ మహిళ వద్ద ఉన్న బంగారు ఆభరణాలపై కన్నేసిన నిందితుడు, ఆమెను హత్య చేసి ఆభరణాలను అపహరించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ నెల 21న మధ్యాహ్నం నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అతడి వద్ద నుంచి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

## నాంపల్లి ప్రత్యేక కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**భువనగిరి ఆగస్టు 22, (వార్త వేకువ) :** యాదాద్రి భువనగిరి జిల్లా గతంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన కేసు విచారణలో భాగంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం నాంపల్లి ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. కేసు విచారణలో భాగంగా బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కాకునూరి మహేందర్, కాంగ్రెస్ నాయకులు ఎదుమేకల మహేష్ యాదవ్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## హెజెలో ఫార్మా ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**పోచంపల్లి । ఆగస్టు 22, (వార్త వేకువ) :** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దొతిగూడెంలోని హెజెలో ఫార్మా కంపెనీలో శుక్రవారం రాత్రి రియాక్టర్ పేలుడు సంభవించి ఇద్దరు కార్మికులు మృతి చెందిన ఘటనపై భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులను శనివారం గాంధీ ఆసుపత్రిలో పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గతంలోనూ ఈ కంపెనీలో ప్రమాదాలు చోటుచేసుకున్న నేపథ్యంలో ఘటనను తీవ్రంగా పరిగణించిన ఎమ్మెల్యే, భువనగిరి జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే యశోద, సన్‌రైజ్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే ఆరా తీశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవడంతో పాటు, కంపెనీ యాజమాన్యం నుంచి తగిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. ఎమ్మెల్యే వెంట పోచంపల్లి నాయకులు పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవ రెడ్డి, సామా మోహన్ రెడ్డి, అంబరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి సమన్వయ సమావేశం





**రామన్నపేట। ఆగస్టు 22 (వార్త వేకువ) :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి సమన్వయ సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 12, 2026 శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్న నేపథ్యంలో అధిక సంఖ్యలో కేసులను రాజీ మార్గంలో పరిష్కరించి, కక్షిదారులకు త్వరితగతిన న్యాయం అందించాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ జి. సబిత అధ్యక్షత వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. రత్నకుమారి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి డి. సత్యయ్య పాల్గొన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులను గుర్తించి, సంబంధిత పక్షాలతో సమన్వయం చేసుకుంటూ వీలైనన్ని ఎక్కువ కేసులను స్నేహపూర్వకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం కావడంతో సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు కక్షిదారులకు త్వరితగతిన న్యాయం లభిస్తుందని న్యాయమూర్తులు పేర్కొన్నారు. సమావేశానికి రామన్నపేట సబ్-ఇన్‌స్పెక్టర్, మోత్కూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు కోర్టు కానిస్టేబుళ్లు హాజరయ్యారు. జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు న్యాయశాఖ, పోలీసు శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, కేసుల పరిష్కారానికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులను రాజీ ద్వారా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు సహకరించాలని మండల న్యాయ సేవా కమిటీ, రామన్నపేట కోరింది.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటరమణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (వార్త వేకువ) :** భద్రాచలం ఏరియా హాస్పిటల్‌లో పోస్టుమార్టం నిమిత్తం ఉంచిన నడికుడి గ్రామానికి చెందిన కురుసం వెంకటరమణ పార్థివదేహాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సందర్శించి నివాళులర్పించారు.శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు.ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఆయనతోపాటు పార్టీ నాయకులు అన్నెం సత్యనారాయణమూర్తి (సత్యాలు)తదితరులు ఉన్నారు.

## కొమ్మాయిగూడెం జెడ్ పి హెచ్ ఎస్ లో విద్యార్థులకు చట్టపరమైన అవగాహన





**రామన్నపేట। ఆగస్టు 22, (వార్త వేకువ) :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయి గూడెం గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టపరమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రామన్నపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. రత్నకుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్, మాదకద్రవ్యాల దుర్వినియోగం, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, పోక్సో చట్టం, సైబర్ భద్రత, గుడ్ టచ్--బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను నిరోధించాలని సూచించారు. పోక్సో చట్టం ద్వారా బాలలకు కల్పించిన రక్షణలు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు వివరించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098ను సంప్రదించాలని తెలిపారు. మైనర్లు వాహ నాలు నడపకూడదని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ ఎం.ఏ. మజీద్, సీనియర్ అడ్వకేట్ పి. జగతయ్య, అడ్వకేట్ యాదాసు యాదయ్య, అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి, జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఇలాంటి చట్టపరమైన అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు తమ హక్కులు, బాధ్యతలు, చట్టాలపై అవగాహన పెంచి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

## పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ శ్రేణులు మెగా అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా మెగాస్టార్ జిరంజీవి 71వ పుట్టినరోజు వేడుకలు





**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (వార్త వేకువ) :** కొత్తగూడెం చుంచుపల్లి కేంద్రంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు ను పురస్కరించుకుని, తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర మాజీ హెల్త్ డైరెక్టర్,డా.జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్.గడల. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, శనివారం, కొత్తగూడెం కేంద్రం లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ శ్రేణులు, మెగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మాజీ కేంద్రమంత్రి మెగాస్టార్ చిరంజీవి 71 వ పుట్టిన, రోజును, కేక్ కట్ చేసి, వేడుకను ఘనంగా అభిమానులు సందడితో నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా అభిమానులకు పవన్ కళ్యాణ్ అభిమానులకు జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు,ఈ వేడుకలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా, పలువురు, నాయకులు, అభిమానులు, మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో, అంచలంచెలుగా, కష్టపడి మెగాస్టార్ గా ఎదిగిన చిరంజీవి అందరికీ ఆదర్శప్రాయుడు అని, అభిమానుల హృదయాలలో చెరగని ముద్రలు వేశాడని,వారు,కొనియాడినారు.మెగా అభిమానులు, మాట్లాడుతూ, చిరంజీవి బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసి లక్షల మందికి ప్రాణం పోసి,వారి ఆధర, అభిమానాలు పొంది గొప్ప మానవత మూర్తి అయ్యినారని,తెలిపినారు. చిరంజీవి ఆయురారోగ్యాలతో, కలకాలం జీవించాలని కోరుతూ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు, చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన పార్టీ నాయకులు, మరియు మహిళా సోదరీమణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ ద్విచక్ర వాహనాలపై మణుగూరు సీఐ నాగబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (వార్త వేకువ) :** మణుగూరు పట్టణంలో బుల్లెట్ వాహనాలు, వాహనాల నెంబర్ ప్లేట్లు, పత్రాలు, ట్రాఫిక్ నిబంధన అమలపై సీఐ నాగబాబు ఆధ్వర్యంలో వాహనాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘించిన, వాహనాల పొగ గొట్టాల ద్వారా పెద్ద శబ్దాలతో రోడ్లపై నడిపిన బుల్లెట్ వాహనా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, సీఐ నాగబాబు, హెచ్చరించారు.

## అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ జాబిత జిల్లా డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నకు అందజేత



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (వార్త వేకువ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు,తోటా,దేవి,ప్రసన్న,కి,అశ్వాపురం మండలంలోని 24 గ్రామ పంచాయతీల కాంగ్రెస్ పార్టీ, గ్రామ కమిటీల జాబితాను శనివారం. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ఆధ్వర్యంలో కమిటీల వివరాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్నకు అందజేశారు. ఈ సందర్భంగా ఓరుగంటి రమేష్ బాబు, గాదె కేశవరెడ్డి, వారు ఇరువురు మాట్లాడుతూ, మండల పరిధి లోని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం,నాయకులను, కార్య కర్తల ను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, పథకాలు,జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,పై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా కమిటీ లను ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు గాదె కేశవరెడ్డి, ఎస్కే గాలిబ్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వేముల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
ఆదివారం 23 -08 -2026

# అధునాతన ట్రాఫిక్ అవగాహన వాహనాన్ని ప్రారంభించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్

**ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి.**

**ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి.**

**ప్రజలు, వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచేందుకే ఈ ప్రత్యేక కార్యక్రమం.**



**కర్నూలు :** రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద అధునాతన ట్రాఫిక్ అవగాహన వాహనాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ కర్నూలు నగరంలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై మరింత అవగాహన కల్పించేందుకు డిజిటల్ స్క్రీన్‌తో కూడిన అధునాతన అవగాహన వాహనాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ డిజిటల్ స్క్రీన్ పై ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించే వీడియోలను ప్రదర్శిస్తామన్నారు. హెల్మెట్ ధరించకపోవడం , మద్యం సేవించి వాహనాలు నడపడం, వేగ నియంత్రణ లేకపోవడం , సిగ్నల్స్ జంపింగ్, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వంటి తదితర రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను కూడా ప్రదర్శించి, ప్రమాదాల వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. కర్నూలు నగరంలో ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా రద్దీ ప్రాంతాలను గుర్తించి, వివిధ ప్రదేశాల్లో, వివిధ సమయాల్లో ఈ అవగాహన వాహనం ద్వారా ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తామన్నారు. ట్రాఫిక్ పోలీసులు కేవలం నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడమే కాకుండా, ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధారణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ద్విచక్ర వాహనదారులు రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, అతివేగంగా వాహనాలు నడపడం వంటి వాటిపై ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిని నివారించేందుకు ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. కర్నూలు నగరంలో అవసరమైన ప్రాంతాల్లో డివైడర్లు, వన్‌వేలు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, హెల్మెట్ ధరించి, సీట్ బెల్టులు ధరించి, సురక్షితంగా వాహనాలు నడపాలని కర్నూలు ఎస్పీ గారు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు కర్నూలు ఎస్పీ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, హోంగార్డ్స్ డీఎస్పీ ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసూదన్ రావు, కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేయాలని ఈ నెల 24వ తేదీ కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**డి. హెచ్. పి .ఎస్**




**కర్నూలు :** స్థానిక సి.ఆర్ భవన్ నందు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈ సందర్భంగా డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి మహేష్ మాట్లాడుతూ ఎస్సీ జనాభా నిష్పత్తి కి అనుగుణంగా నిధులను కేటాయించి ఆ నిధులు ఎస్సీ ప్రజల సంక్షేమానికి వినియోగించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఇది కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాదని, ఎస్సీ కులాల ప్రజల ఆర్థిక, సామాజిక ,విద్యా రంగాల్లో సమాన అవకాశాలు పొందెల చేసి వారి సమగ్ర అభివృద్ధిని సాధించేందుకు రూపొందించింది అని వారన్నారు. అలాగే షెడ్యూల్ కులాల పేదరికం తగ్గించి. జీవన ఉపాధి అవకాశాలు పెంచే విధంగా స్వయం ఉపాధి నైపుణ్య అభివృద్ధిని ప్రోత్సహించడమే దీని లక్ష్యమని వారన్నారు. భూమి. గృహం. త్రాగునీరు. రహదారుల లాంటి మౌలిక సదుపాయాలు కల్పించడం సామాజిక అసమానతలు వివక్షతను తగ్గించే విధంగా ఉపయోగపడుతుందని వారన్నారు. సమాన అవకాశాలు కల్పించడం దీని ప్రధానఉద్దేశం అన్నారు. గత 12 సంవత్సరాలుగా నిధుల విడుదల ఖర్చు బాగా తగ్గిపోయిందన్నారు. విడుదలైన నిధులు కూడా జనరల్ స్కీములైన తల్లికి వందనం పెన్షన్ లాంటి వాటికి మళ్లించడం వలన వీరి అభివృద్ధి కుంటుపడిందన్నారు. గతంలో భూమి కొనుగోలు ట్రాక్టర్లు బస్సులు చిన్న పరిశ్రమల స్థాపన కోసం నిధులు ఖర్చు చేసి వారన్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ ఎస్ ఎఫ్ డి సి నుండి 90 శాతం సబ్సిడీతో నిధులు విడుదల అయ్యేయి అని వారన్నారు. అవి ఇప్పుడు పూర్తిగా బంద్ చేశారన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్కు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదన్నారు. తక్షణమే ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేయాలని లేని పక్షంలో భవిష్యత్తులో అన్ని దళిత ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కూడా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర. జిల్లా కోశాధికారి సి. కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు ఏం. బీసన్న.న ల్లన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కరువు ప్రభావంతో రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేయండి



**కర్నూల్ :** కర్నూలు జిల్లాలో రైతులు తీసుకున్న రుణాలు చెల్లించడానికి ఇది సమయం కాదని డబ్బులు కట్టేందుకు సమయం ఇవ్వాలని కే డి సి సి బ్యాంక్ సీఈఓ బాలాజీ కి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగనాథం,కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగనాథం మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాల్లో వర్షభా వము వలన తీవ్రతమైన కరువు ఉన్నది ఈ కరువు వల్ల పంటలన్ని ఎండిపోయాయి ఏ పంట కూడా సక్రమంగా పంటలు పండలేదు లక్షల ఎకరాలు బీడు భూములుగా ఉన్నాయి ఇప్పుడు వర్షాలు వచ్చినా పంటలు పండవు ఇలాంటి పరిస్థితులలో బ్యాంకు అధికారులు తమ బ్యాంకు రుణాలను వసూలు చేయడానికి పూనుకోవడం సరైన పద్ధతి కాదు ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో రైతులు తీసుకున్న క్రాఫ్ లోన్స్ లాంగ్ టర్మ్ లోన్ ల్యాండ్ డెవలప్మెంట్ లోన్ ఏది కూడా చెల్లించలేరు వర్షాలు లేక వేసిన పత్తి, వేరుశనగ, కంది, మొదలైన పంటలు పండకుండా ఉంటే ఇలాంటి పరిస్థితులలో రైతుల రుణాలు ఏ విధంగా చెల్లిస్తారు గతంలో రైతులు బ్యాంకుల దగ్గర రుణాలు తీసుకున్నారు సక్రమంగా చెల్లించారు మల్ల తిరిగి బ్యాంకులు కూడా రైతులుకు రుణాలు ఇచ్చారు కావున ఈ నేపథ్యంలో ఇంత తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నందువలన తక్షణమే రైతుల పొలాలు వేలం వెయ్యాలని ఆలోచనను మానుకోవాలి. గ్రామాలలోకి పోయి వేలం వేదనికి పోతే రైతులు తిరుగుబాటు చేస్తారు ఘర్షణలు మొదలవుతాయి కావున జిల్లా మొత్తాన్ని కర్నూలు జిల్లాగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బ్యాంకుల రుణాలు కూడా వసూలు చేయరాదని బ్యాంకులో రుణాలన్నీ మాఫీ చేయాలని రైతాంగ ఆదుకోవాలని వడ్డీతో సహా మొత్తం రుణాలన్నీ మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని పదేపదే డిమాండ్ చేస్తున్నాము. ఈ నేపథ్యంలో మీరు రైతులకు సమయం ఇవ్వాలని అప్పులు తీసుకున్న రైతుల అప్పులు చెల్లించడం లేదని వారి పొలాలను వేలం వేస్తామని ప్రకటించడానికి తక్షణమే నిర్మించుకో వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి రాముడు, నాయకులు భద్ర, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సుధాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

**బి. గిడ్డయ్య, ఎన్. రంగనాయుడు**




**కర్నూల్ :** సిపిఐ పూర్వపు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం సిపిఐ శ్రేణులు కృషి చేయాలని సిపిఐ కర్నూలు జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు లు పిలుపునిచ్చారు. శనివారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బి గిడ్డయ్య ఎన్ రంగనాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గిడ్డయ్య, రంగనాయుడు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి గారు కర్నూలు నగరంలో విద్యనభ్యసిస్తు ఇక్కడినుండే విద్యార్థి ఉద్యమ ప్రస్థానం ప్రారంభమై ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడమే కాకుండా తను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు నిలబడిన మహాయోధుడు అని ఆయన కొనియాడారు విద్యార్థి దశ నుండే అసమానతలు లేని సమాజం కావాలని అందరికీ విద్య, వైద్యం, సమానంగా అందాలని ముఖ్యంగా పేద ప్రజలకు ప్రభుత్వ భూములు పంచాలని ఉద్దేశంతో అనేక భూ పోరాటాలకు నాయకత్వం వహించి విజయం సాధించారన్నారు. కర్నూలు జిల్లాలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాంతరెడ్డి దగ్గర సీలింగ్ యాక్ట్ కు వ్యతిరేకంగా ఉన్న భూములను భూ పోరాటం చేసి 11 వందల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేయడానికి ఆయన నాయకత్వం వహించారని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు ఇలా చెప్పుకుంటూ పోతే విపరీతంగా పెరిగిపోతున్న కరెంటు బిల్లులకు వ్యతిరేకంగా విద్యుత్ పోరాటానికి నాయకత్వం వహించి సఫలీకృతులయ్యారని వారు కొనియాడారు రాష్ట్రంలో, దేశంలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన నిత్యం అధ్యయనం చేస్తూ ఆ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు రూపకల్పన చేశాడని కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి డోన్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి కి గట్టి పోటీ ఇచ్చారని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు నేడు దేశంలో రాష్ట్రంలో పాలకులు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నారు తప్ప పేద మధ్యతరగతి ప్రజల గురించి వారి హక్కుల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదని,పేద ప్రజల భూమి కోసం భుక్తి కోసం అసమానతలు లేని సమాజం కోసం సిపిఐ గా నిరంతరం పోరాటాలు కొనసాగించి వాటి సాధన కోసం పోరాటాలు నిర్వహించాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని వారు కొనియాడారు కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, కె శ్రీనివాసులు, నగర సహాయ కార్యదర్శి సి మహేష్, డి శ్రీనివాసరావు నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, భద్ర కుమార్, అన్వర్, నల్లన, టి రామాంజి, రాముడు, నాగరాజు, చంటి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో క్రీడాకారులకు ప్రభుత్వం సరైన వసతులు కల్పించాలి

**ఉద్యోగ నియామకాలలో పారదర్శకంగా నియామకాలు చేపట్టాలి**

**రాష్ట్ర కాంగ్రెస్ క్రీడా విభాగం చైర్మన్ జీవివిఎస్ కమలాకర రావు**




**కర్నూల్ :** జిల్లాలో క్రీడాకారులకు క్రీడా మైదానాలలో కూటమి ప్రభుత్వం సరైన వసతులు కల్పించాలని, అలాగే ఉద్యోగ నియామకాలలో పారదర్శకంగా క్రీడాకారుల నియామకాలు చేపట్టాలని రాష్ట్ర కాంగ్రెస్ (స్పోర్ట్స్ సెల్) క్రీడా విభాగం చైర్మన్ జీవీవిఎస్ కమలాకర రావు గారు డిమాండ్ చేశారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా శనివారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమలాకర్ రావు గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని జిల్లాలు పర్యటిస్తున్నామని ఈరోజు ఉదయం క్రీడ మైదానంలో క్రీడాకారులను కాంగ్రెస్ నాయకులతో కలిసి కలవడం జరిగిందని క్రీడలలో ఫుట్ బాల్, బ్యాట్మెంటన్, క్రికెట్ మొదలగు పోలీసు ఎస్సై శిక్షణ తీసుకుంటున్న వారిని కలిశామని వారితో కలవడం సంతోషంగా ఉందని వారికి ప్రభుత్వం సరైన వసతులు కల్పించడం లేదని ఆవేదన చెందుతున్నారని వారికి ప్రభుత్వం సరైన వసతులు కల్పిస్తే పోటీలలో రాణించగలరని తెలియజేశారు. అలాగే నీట్ పేపర్ లీకేజీ బిజెపి చేసిన తప్పు వల్ల విద్యార్థులు జంతర్మంతర్ వద్ద హింసించబడ్డారని ఆ సంఘటనతో బిజెపి చేసిన తప్పుకు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని తెలియజేశారు. అలాగే కేంద్రం ఈవీఎంలను మేనేజ్ చేసుకుంటున్నారని ఈసారి దేశంలో బిజెపి ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం తథ్యమని తెలియజేశారు. ఉద్యోగాల నియామక ప్రక్రియ సజావుగా జరగడం లేదని జిల్లాలో ఉద్యోగాలు చాలా ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ చేయనందున నిరుద్యోగుల సంఖ్య పెరుగుతుందని యువత ఆవేదన చెందుతున్నారని ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధంగా ఉన్నామని మాకు మీ మద్దతు కావాలని కోరుచున్నారని, కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర పర్యటన ప్రారంభించామని ప్రతి జిల్లాలో స్పోర్ట్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రతి జిల్లా కమిటీలో జిల్లా చైర్మన్, వైస్ చైర్మన్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలు ఉంటారని ఎలాంటి క్రీడా పోటీలు అయినా మీ టాలెంట్ నిరూపించుకుంటే మీకు ప్రభుత్వ నియామకాలలో నిజాయితీగా ఎంపిక కొనసాగేలా కాంగ్రెస్ పార్టీ తరపున మేమందరం మీకు అండగా ఉంటామని మా రాష్ట్ర అధ్యక్షురాలు ఒక వెబ్ సైట్ ను ప్రారంభించ దలుచుకున్నారని ఆ వెబ్సైట్లో జిల్లా టీం, రాష్ట్ర టీం మరియు రాష్ట్ర అధ్యక్షుల ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంటాయని ఈ విషయాలన్నీ మా జాతీయ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ తో మాట్లాడతారని ఎవరికి అన్యాయం జరిగినా ఆ వెబ్సైట్లో రిజిస్టర్ అయితే తప్పకుండా కాంగ్రెస్ పార్టీ పోరాడి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలియజేశారు. అలాగే కర్నూలు జిల్లాలో క్రీడాకారులకు మైదానంలో సరైన వసతులు లేవని వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కమలాకర్ రావు గారిని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున శాలువాలు, కండువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ గౌరవ సలహాదారు ఉండవెల్లి వెంకటన్న, మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు, ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, కోఆర్డినేటర్లు ఎం కాశీం వలి, అనంతరత్నం మాదిగ, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి వసి బాషా, వార్డు ఇన్చార్జీలు షేక్ షబ్బీర్ జావీద్ మొదలగువారు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలలో అభివృద్ధి చెందాలి



**నందవరం :** పిల్లలు చదువులతో పాటు క్రీడల్లోనూ, భాషలోనూ, సామాజిక నైతిక, తదితర అభివృద్ధి పథంలో నడిపించడమే ఐసిడిఎస్ యొక్క ముఖ్య ధ్యేయమని శిరీష పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన నందవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్ఞాన జ్యోతి కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నీలమ్మ,ఇ౼ాలైన సురేష్, నాగరాజు టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జ్ఞాన జ్యోతి కార్యక్రమానికి మండలంలోని అంగన్వాడీ టీచర్లు హాజరయ్యారు. అబ్జర్వర్ గా హాజరైన కె ఆర్ పి శిరీష మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల లోపల పిల్లలందరికీ అంగన్వాడీ కేంద్రాల్లో విద్యాబుద్ధులు భవిష్యత్తు ఎదుగుదల ప్రాణాళికకు తొలిమెట్టు అన్నారు. అసెస్మెంట్ ప్రాధాన్యతను తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాలే ప్రతి ఒక్కరికి భవిష్యత్తుకు పునాదులు అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో క్రమశిక్షణతో పాటు అక్షరాభ్యాసంతో పాటు, పిల్లల ఎదుగుదల సామాజిక ఎదుగుదల, అభివృద్ధిలో ఎదుగుదల, క్రీడల్లో ఎదుగుదల, వంటి మార్పులు చిన్న చిన్నగా మొదలై జ్ఞానం పెంపొందే విధంగా క్రీడలతో, విద్యాభ్యాసంతో ఎదుగుదలకు అంగన్వాడీ టీచర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరే విధంగా ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు ట్రైనింగ్ నిర్వహించి, ఏ విధంగా పిల్లలను ఎదుగుదలకు కృషి చేయాలి, పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి, అదేవిధంగా పుట్టిన బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎందుకు తాగించాలి, దానితోపాటు చిన్నచిన్నగా తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే యుక్తవయసు బాలికలు, లైంగిక వేధింపులను ఏ విధంగా ఎదుర్కొనాలి, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి, మహిళలు విద్యతోపాటు క్రీడల్లోనూ అన్ని రంగాల్లో రాణించే విధంగా అంగన్వాడీ కేంద్రం నుండి మొదటి దశతో ప్రారంభమై భవిష్యత్తు పునాది వరకు ఏకాగ్రతతో పట్టుదలతో సాధించి విజయం చేకూరాలని తదితర అంశాలపై టీచర్లతో నృత్యాల ద్వారా నాట్యం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బిట్స్ కళాశాలలో డ్రోన్ అండ్ ఐఓటీ ల్యాబ్ ప్రారంభం.



**కర్నూలు :** బృందావన్ ఇన్సుట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రోన్స్ అండ్ ఐఓటీ ల్యాబ్ ను కర్నూలు ట్రిపుల్ ఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. జే. క్రిష్ణయ్య ప్రారంభించారు. కర్నూలు సమీపంలోని చిన్నటేకూర్ వద్ద ఉన్న బిట్స్ కళాశాలలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన క్రిష్ణయ్య మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ డీయం కర్నూలు కు తలమానికం లాంటిదన్నారు. ట్రిపుల్ ఐటీ కళాశాల నుంచి స్థానికంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలకు సహకారం అందిస్తున్నామన్నారు. డ్రోన్ టెక్నాలజీ మరియు ఐఓటీ టెక్నాలజీ భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమన్నారు. ఇంజనీరింగ్ లోని అన్ని బ్రాంచ్ లకు డ్రోన్ టెక్నాలజీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయం, భవన నిర్మాణ రంగం, డిఫెన్స్ లో డ్రోన్స్ ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని క్రిష్ణయ్య వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కర్నూలు లో డ్రోన్ హాబ్ రావడం ఎంతో శుభపరిణామం అన్నారు. డ్రోన్ హాబ్ వల్ల మరెన్నో పరిశ్రమలు రావడంతో పాటు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, సొంతంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం డ్రోన్ అండ్ ఐఓటీ ల్యాబ్ ప్రారంభించడం సంతోషంగా ఉందని బిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల కోసం రెండు డ్రోన్స్ కూడా అందుబాటులో ఉంచామన్నారు.

# సాసా'తో స్వచ్ఛతకు సరికొత్త రూపు కమిషనర్ చల్లా ఓబులేసు

**కేసీ కెనాల్‌లో యుద్ధప్రాతిపదికన గుర్రపుడెక్క తొలగింపు**



**కర్నూలు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని, ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర (సాసా) కార్యక్రమం ద్వారా నగర స్వచ్ఛతకు సరికొత్త రూపు సంతరించుకుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. శనివారం 'సాసా' కార్యక్రమంలో భాగంగా జోహరా పురం కేసీ కెనాల్ బండ్ (పాకెట్ పార్క్) వద్ద మొక్కలు నాటారు. అనంతరం కేసీ కెనాల్‌లో గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ఒక అంశంతో శుభ్రతకు నాంది పలుకుతుండటంతో నగరంలో సమూలమైన మార్పులు కనిపిస్తున్నాయన్నారు. ఈ నెల మూడో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉన్నందున నాలుగో శనివారం సాసా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కేసీ కెనాల్‌లో దట్టంగా పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించేందుకు హిటాచీకి ప్రత్యేకంగా రింగ్ తయారు చేయించి, 10 ట్రాక్టర్లతో యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, కృష్ణలత, సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇన్స్పెక్టర్లు శివశంకర్, హుస్సేన్, టీపీఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్స్ తనిఖీ మరియు అవగాహన సదస్సు



**కర్నూలు :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి., కర్నూలు కలెక్టర్ ఆఫీస్ దగ్గర గల బీసీ, ఎస్టీ, ఎస్సీ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలను అడిగి వారికి అందుతున్న భోజనం వసతి సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారాలుతో కూడిన భోజనాన్ని ప్రతిరోజు అందించాలని వార్డెన్ లను ఆదేశించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ లను హాస్టల్ రికార్డులను పరిశీలించారు. పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, (పిల్లలకు బాల-స్నేహపూర్వక న్యాయ సేవలు మరియు వారి రక్షణ) పథకం, 2024, సంక్షేమ పథకాలను గురించి అవగాహన కల్పించారు మరియు వారికీ ఏవైనా చట్టపరమైన సమస్యలుంటే లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ సదస్సులో హాస్టల్స్ వార్డెన్స్ శైలజ, సులోచన మరియు పిల్లలు పాల్గొన్నారు.



# మేడిగడ్డ ఏడో బ్లాక్‌లో కాంక్రీట్ లోపం అన్నారం, సుందిళ్లలు ఓకే నివేదిక

**మేడిగడ్డ ఏడో బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత లోపం**

**ఏడో బ్లాక్‌లో మినహా మిగిలిన బ్లాక్‌లు ఓకే**

**పరీక్షలు చేస్తున్న నిపుణులు**

**మేడిగడ్డ బ్యారేజ్ పరిస్థితిపై సీడబ్ల్యూపీఆర్ఎస్ నివేదిక**



మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ నిర్మాణంలో కాంక్రీట్ నాణ్యత లోపించినట్లు తేలింది. ఈ బ్లాక్‌లోని 16 నుంచి 21వ పియర్ వరకు నాణ్యతా లోపాలున్నట్లు కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ నిర్వహించిన కాంక్రీట్ క్వాలిటీ పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. 6 పియర్లలో నాణ్యత లేకపోవడం లేదా ప్రశ్నార్థకంగా ఉన్నట్లు పేర్కొంది. అన్నారంలో ఏ బ్లాక్‌లోనూ, ఏ పియర్‌లోనూ సమస్య లేదని, నాణ్యత బాగుందని స్పష్టం చేసింది. సుందిళ్ల బ్యారేజీలో కూడా కాంక్రీట్ నాణ్యత బాగుందని, ఒక బ్లాక్‌లో ఒక శాతం మాత్రమే సమస్య ఉందని పేర్కొంది.నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ పద్ధతిలో 2 పరీక్షల నిర్వహణ : కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణలో భాగంగా ఇప్పటికే పలు పరీక్షలు జరుగుతున్నాయి. బ్యారేజీల కాంక్రీట్ స్ట్రక్చర్ నాణ్యత ఎలా ఉంది డిజైన్ ప్రకారం వరద ప్రవాహం వెళ్తుందా లేక ఇంకేమైనా సమస్యలున్నాయా వీటికి కాంక్రీట్ నాణ్యతకు ఉన్న సంబంధంపై అధ్యయనం జరిగింది. పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ పద్ధతిలో రెండు పరీక్షలు నిర్వహించింది. అల్ట్రాసోనిక్ పల్స్ వెలాసిటీ టెస్ట్, రీబౌండ్ హ్యామర్ టెస్ట్‌ల ఆధారంగా బ్యారేజీల కాంక్రీట్ నాణ్యతపై చేసిన అధ్యయన నివేదికను సీడబ్ల్యూపీఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త ఎంఎస్ హనుమంతప్ప కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్‌కు పంపారు. మేడిగడ్డ బ్యారేజీ 8 బ్లాక్‌లలో 68 స్పిల్‌వే గేట్లు, 17 అండర్ స్లూయిస్ గేట్లు కలిపి 85 రేడియల్ గేట్లున్నాయి. వీటికి సంబంధించిన అన్ని పియర్స్‌పై అధ్యయనం జరిగింది.మేడిగడ్డ ఏడో బ్లాక్‌లో కాంక్రీట్ లోపం ఆరో బ్లాక్ కాంక్రీట్ నాణ్యతపై సందేహం : బ్యారేజీలో 84,800 యూపీవీ, 50,400 ఆర్‌హెచ్‌టీ నమూనాలు సేకరించి పరీక్షించారు. 8 బ్లాక్‌లకుగాను ఒకటి నుంచి ఆరు, ఎనిమిదో బ్లాక్‌లో ఎలాంటి నాణ్యతా సమస్యలు లేవని పేర్కొంది. అన్నారం, సుందిళ్లలో కొన్ని ఎక్స్‌లెంట్, గుడ్ అని పేర్కొనగా మేడిగడ్డలో మాత్రం గుడ్, సంతృప్తికరం అనే నిర్ధారణలు ఎక్కువగా ఉన్నాయి. ఆరో బ్లాక్‌లోని 33,34వ పియర్‌లో తక్కువ భాగం కాంక్రీట్ నాణ్యతపై సందేహం వ్యక్తం చేసినా 95 శాతం ఫలితాలు బాగున్నాయి కాబట్టి మొత్తమ్మీద కాంక్రీట్ నాణ్యత సంతృప్తికరమేనని పేర్కొంది. అయితే 2023లో కుంగిన ఏడో బ్లాక్‌లో మాత్రం రెండు పరీక్షల్లోనూ నాణ్యతకు సంబంధించి లోపాలు వెలుగు చూశాయి.నాణ్యతలో పూర్తిగా సందేహాలున్నట్లు పేర్కొంది. ఈ బ్లాక్‌లో మొత్తం 11 పియర్స్ ఉండగా12 నుంచి 15 వరకు, తర్వాత 22వ పియర్ బాగున్నాయి. 22వ పియర్‌లో కూడా 3.9 శాతం ఫలితాలు సందేహం, 1.9 శాతం పూర్ అని నివేదికలో పేర్కొన్నా మిగిలిన ఆరు పియర్లలో చాలా ఎక్కువగా ఉండటంతో ఇవి సమస్యగా పేర్కొంది. అత్యధికంగా నాణ్యత సందేహం, పూర్ అని పేర్కొన్న వాటిలో 19, 18, 20, 17, 21, 16వ పియర్‌లకు సంబంధించి వరుసగా 73.3శాతం, 65.5, 61.1, 50.5, 49.9, 41.3 శాతాలుగా ఉన్నాయి. వీటి పునరుద్ధరణకు సమగ్ర పరిశీలన, అనుబంధ పరీక్షలను సీడబ్ల్యూపీఆర్ఎస్ సిఫార్సు చేసింది. అన్నారంలో ఎలాంటి సమస్యా లేదు : అన్నారం బ్యారేజీలో నూటికి నూరు శాతం ఎలాంటి నాణ్యతా సమస్యలు లేవని నివేదిక వెల్లడించింది. 50 శాతానికి ఫలితాలు ఎక్స్‌లెంట్‌గా తెలిపింది. మిగిలినవి గుడ్ అని పేర్కొంది. ఈ బ్యారేజీలో ఉన్న 72 పియర్స్‌కు అధ్యయనం జరిగింది. 60,973 ఖూం నమూనాలు, 39,600 రీబౌండ్ హ్యామర్ టెస్ట్ నమూనాలు సేకరించి పరీక్షించారు. ఇందులో 49.7శాతం నుంచి 54.5 శాతం కాంక్రీట్ ఎక్స్‌లెంట్‌గా.. 45.5 శాతం నుంచి 50.3 శాతం వరకు గుడ్‌గా నివేదిక పేర్కొంది. అన్నారంలోని ఆరు బ్లాక్‌ల్లోనూ నాణ్యతకు సంబంధించి ఎలాంటి సమస్య లేనట్లుగా తెలిపింది. సుందిళ్ల బ్యారేజీలోని ఏడు బ్లాక్‌ల్లోని అన్ని పియర్స్‌కు పరీక్షలు నిర్వహించారు. 69,356 ఖూం, 41,103 =ు నమూనాలు సేకరించారు. ఇందులో నాలుగో బ్లాక్‌లోని ఐదు పియర్స్‌లో మాత్రమే స్వల్ప సమస్యలున్నాయి. బ్లాక్‌లవారీగా చూస్తే నాలుగో బ్లాక్ కన్సాలిడేటేడ్ నివేదిక ప్రకారం 1.1 శాతం సమస్య ఉంది.ఇందులో కూడా 42వ పియర్ దిగువ భాగంలో కుడివైపు కొద్దిగా సమస్య ఉందని ఖూం ఫలితాలన్నింటిలో కాంక్రీట్ నాణ్యత చాలా బాగున్నట్లు రాగా రీబౌండ్ హ్యామర్ టెస్ట్‌లలో ఓ బ్లాక్‌లో కొన్ని నమూనాల్లో తేడా వచ్చినా బ్యారేజీ మొత్తమ్మీద చూసినపుడు కాంక్రీట్ నాణ్యత స్థిరంగా ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

# రాయదుర్గంలో ఎకరా రూ.264 కోట్లు గత రికార్డులు బ్రేక్

**టీజీఐఐసీ భూముల వేలంలో రికార్డు ధర**

**రాయదుర్గం పాన్‌మక్తాలోని 5.25 ఎకరాలకు టీజీఐఐసీ వేలం**

**మూడు నెలల్లోనే భారీగా పెరిగిన ధర**

**రాయదుర్గంలో ఎకరా రూ.264 కోటు**



హైదరాబాద్ నగరంలోని రాయదుర్గంలో ఎకరం భూమి రికార్డు ధర పలికింది. పాన్‌మక్తా ప్రాంతంలోని సర్వే నంబర్ 83/1లోని 5.25 ఎకరాల భూమికి టీజీఐఐసీ శుక్రవారం వేలం నిర్వహించింది. ఈ వేలంలో ఎకరా రికార్డు స్థాయిలో రూ.264 కోట్లకు అమ్ముడుపోయింది. ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని సొంతం చేసుకుంది. మొత్తం 5.25 ఎకరాలనూ ఆ సంస్థే దక్కించుకుంది. ఇదే సర్వే నంబర్‌లో ఈ సంవత్సరం మే నెలలో నిర్వహించిన వేలంలో ఎకరా రూ.237 కోట్లు పలికింది. 3 నెలల క్రితంతో పోలిస్తే రూ.27 కోట్ల అధికంగా లభించినట్లయింది.టీజీఐఐసీ భూముల వేలంలో రికార్డు ధర : రాయదుర్గంలోని పాన్‌మక్తాలో 5.25 ఎకరాల భూమికి టీజీఐఐసీ వేలం నిర్వహించింది. రూ.10కోట్ల చెల్లించి పలు స్థిరాస్తి సంస్థలు ఆన్ లైన్ బిడ్డింగ్‌లో పాల్గొన్నాయి. ప్రారంభ ధర రూ.175 కోట్ల నుంచి బిడ్డింగ్ ప్రారంభమైంది. కనీసం కోటి రూపాయలు అధికంగా బిడ్డింగ్ వేయాల్సి ఉండటంతో పలు సంస్థలు పోటీపడి మరి బిడ్డింగ్ దాఖలు చేశాయి. చివరికి ఎంఎస్ఎన్ రియాల్టీ కంపెనీ రూ.264 కోట్లు అధికంగా బిడ్డింగ్ దాఖలు చేయడంతో ఆ కంపెనీని టీజీఐఐసీ అధికారులు ఎంపిక చేశారు. దీంతో టీజీఐఐసీకి రూ.1381 కోట్లు ఆదాయం సమకూరినట్లయింది. ఐటీ కారిడార్ కావడంతో ఆ ప్రాంతంలో భూమికి ఎంతో విలువ ఉంది. ఇప్పటికే పలు బహుళ అంతస్థుల భవనాల్లో అంతర్జాతీయ కంపెనీల కార్యాలయాలు కొనని ఊగుతున్నాయి. జీసీసీ, ఐటీ కంపెనీలు, ఇతర కార్పొరేట్ కార్యాలయాలు పెట్టుబడులకు ముందుకు వస్తున్నాయి.ఇక్కడ భూములకు భారీ డిమాండ్‌కు కారణమిదే రాయదుర్గం ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలుండటంతో బహుళజాతి కంపెనీలు కార్యాలయాల ఏర్పాటు కోసం లీజు, లేదా అద్దెకు తీసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. బెంగళూరు, పుణె, ముంబయి, దిల్లీతో పోలిస్తే కాస్ట్ ఆఫ్ లివింగ్ తక్కువగా ఉండటం, మానవ వనరుల లభ్యత ఎక్కువగా ఉండటంతో జీసీసీలు, డేటా సెంటర్లు ఏర్పాటవుతున్నాయి. దీంతో స్థిరాస్తి సంస్థలు విశాలమైన స్థలాలు కొనుగోలు చేసి భారీ ఆకాశహర్మ్యాలను నిర్మించి లీజుకు ఇస్తున్నాయి. టీజీఐఐసీ వేలం వేసే భూములకు సంబంధించి వివాదాలు ఉండవనే ఉద్దేశంతో స్థిరాస్తి సంస్థలు విలువైన భూములను దక్కించుకోవడానికి పోటీ పడుతున్నాయి. దీంతో ఎకరం ధర గత రికార్డు బద్దలుకొట్టి రూ.264 కోట్ల పలికింది.

# హుస్సేన్‌సాగర్‌లో ఆకట్టుకుంటున్న లేజర్ షో

**'కోహినూర్' వజ్రం చరిత్ర కళ్లకు కట్టేలా ప్రదర్శన**

**సంజీవయ్య పార్క్ వద్ద ఆకట్టుకుంటున్న లేజర్ షో**

**రూ.49 కోట్ల వ్యయంతో లేజర్ షో ఏర్పాటు**

**చేసిన టూరిజం శాఖ**



కోహినూర్ చరిత్రను చూపిస్తూ ప్రత్యేక ప్రదర్శన


రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యపు చీకటి రోజులను చరిత్ర ఎప్పటికీ మర్చిపోదు. అందులో కోహినూర్ వజ్రం ఎంతో కీలకం. భరత నేలపై పుట్టి చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన ఆ వజ్రాన్ని తెల్లదొరలు ఎత్తుకెళ్లిన కథలు ఎన్నో విన్నాం. బ్రిటిష్ సంకెళ్లు తెంచుకొని ప్రజాస్వామ్యంలోకి అడుగు పెట్టినా కోహినూర్ కీర్తి ఎన్నటికీ తగ్గదు. ఆ చరిత్ర ఎప్పుడు విన్నా ప్రతి భారతీయుడి రక్తం మరుగుతుంది. మరి ఆ వైభవాన్ని కళ్లారా చూస్తే కచ్చితంగా రోమాలు నిక్కబొడుచుకుంటాయి. అలాంటి అనుభూతి పొందాలంటే హుస్సేన్ సాగర్ వద్ద సంజీవయ్య పార్క్‌లో ఏర్పాటు చేసిన కోహినూర్ మల్టీమీడియా లేజర్ షోకు వెళ్లాల్సిందే. ఆ లేజర్ షో విశేషాలెంటో మనమూ చూద్దాం.హుస్సేన్‌సాగర్‌లో ఆకట్టుకుంటున్న లేజర్ షో – 'కోహినూర్' వజ్రం చరిత్ర కళ్లకు కట్టేలా ప్రదర్శన రూ.49 కోట్ల వ్యయంతో లేజర్‌షో దేశ చరిత్రలో కోహినూర్ వజ్రానిది ప్రత్యేక స్థానం. భరతనేలపై పుట్టి ఎందరో రాజుల చేతులు మారి ఎన్నో యుద్ధాలను కళ్లారా చూసింది. కాకతీయుల కాలం నుంచి స్వాతంత్ర్య ఉద్యమం వరకు కోహినూర్ వజ్రం ఓ వెలుగు వెలిగింది. ఆ చరిత్రను నేటి తరానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో టూరిజం శాఖ వినూత్న ఆలోచన చేసింది. హుస్సేన్‌సాగర్ వద్ద సంజీవయ్య పార్క్‌లో రూ.49 కోట్ల వ్యయంతో లేజర్ షోను ఏర్పాటు చేసింది.కోహినూర్‌నే ఓ అమ్మాయిగా పరిచయం చేస్తూ తన కథను తనే చెప్పుకునేలా వాటర్ స్క్రీన్ తో కూడిన లేజర్ షోను నిర్వాహకులు రూపొందించారు. కథలు, పాటలు, సంగీతం నీటిపై రంగురంగుల లేజర్ కాంతులు, చారిత్రక చిత్రాలతో షోను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. ప్రముఖ సింగర్ సునీత కోహినూర్ కథకు వాయిస్ ఓవర్ అందించారు. మట్టి నుంచి కోహినూర్ ఎలా పుట్టిందనే కథతో షో మొదలవుతుంది. కాకతీయుల కాలంలో భద్రకాళి అమ్మవారి మూడో నేత్రంగా కోహినూర్‌ను అలంకరించిన విధానం ఆ కాలంలో ఏం జరిగిందనే విషయాలతో లేజర్ షో కొనసాగుతుంటుంది.చూపరులను ఆకట్టుకుంటున్న లేజర్ షో కాకతీయ రాజ్యంపై మాలిక్ కాఫర్ దండయాత్ర యుద్ధ సన్నివేశాలు కోహినూర్ చేతులు మారిన ఘటనలను లేజర్ ప్రొజెక్షన్‌లో చూపించారు. శతాబ్దాల తర్వాత కోహినూర్ బాబర్ చేతుల్లోకి చేరడం, తర్వాత షాజహాన్ నెమలి సింహాసనంలో వజ్రం అలంకరించటం, తాజ్‌మహల్ చిత్రాలను వాటర్ స్క్రీన్‌లో చూపించారు. కోహినూర్ వజ్రం నాదిర్ షా ఆధీనంలోకి వెళ్లి చివరకు బ్రిటిష్ పాలకుల చేతుల్లోకి వెళ్లింది. తర్వాత బ్రిటిష్ రాణి విక్టోరియాకు బహూకరించిన ఘట్టాలను కూడా కళ్లకు కట్టినట్లు చూపించారు. ఝాన్సీ లక్ష్మీబాయి చరిత్ర, స్వాతంత్ర్యానికి ముందు ఆ తర్వాత సందర్భాలతో కోహినూర్ చరిత్రను అనుసంధానిస్తూ లేజర్ షో అద్భుతంగా ప్రదర్శించారు. లేజర్ షోలో తెలంగాణ సాయుధ పోరాటం, ఆపరేషన్ పోలో ఘట్టాలను సైతం ప్రదర్శించారు. ప్రత్యేకంగా తెలంగాణ సంప్రదాయాలు, కళలు చూపరులను ఆకట్టుకున్నాయి.

# నైరుతి పవనాల్లో తీవ్ర అసమానతలు ఏపీలో 40 శాతం వర్షపాతం లోటు



దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు బలహీనంగా కొనసాగుతున్నాయి. ఆగస్టు 21 నాటికి దేశంలో వర్షపాతం 13 శాతం లోటుతో నమోదైంది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిన గణాంకాల ప్రకారం, జూన్ 4 నుంచి ఇప్పటివరకు దీర్ఘకాలిక సగటు 619 మిల్లీమీటర్లకు గాను కేవలం 537.6 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే కురిసింది. అయితే, ఈ జాతీయ సగటుకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు మధ్య తీవ్ర వ్యత్యాసం కనిపిస్తోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయి.పలు రాష్ట్రాలు భారీ వర్షపాతం లోటుతో సతమతమవుతున్నాయి. హరియాణాలో 45 శాతం, బిహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 40 శాతం చొప్పున వర్షపాతం తక్కువగా నమోదైంది. పంజాబ్‌లో 32 శాతం, కర్ణాటకలో 25 శాతం లోటు కొనసాగుతోంది. దీనికి పూర్తి విరుద్ధంగా, ఒడిశాలో 25 శాతం అధిక వర్షపాతం నమోదు కాగా, జమ్మూకశ్మీర్‌లో 6 శాతం అధికంగా వర్షాలు కురిశాయి. వాతావరణ వ్యవస్థలు పదేపదే మధ్య, తూర్పు భారతదేశంలో కేంద్రీకృతం కావడంతో ఉత్తర, వాయవ్య, దక్షిణ ప్రాంతాలు పొడిగా మిగిలిపోతున్నాయి.జూన్‌లో బలహీనంగా ప్రారంభమైన రుతుపవనాలు, జులైలో కాస్త మెరుగుపడినా, ఆగస్టులో లోటు మళ్లీ 11 నుంచి 13 శాతం వద్ద స్థిరపడింది. ప్రభుత్వం గుర్తించిన 262 వర్షాభావ ప్రభావిత జిల్లాల్లో దాదాపు సగం జిల్లాల్లో ఇప్పటికీ లోటు వర్షపాతమే నమోదవుతోంది. ఇది వర్షాధార వ్యవసాయంపై తీవ్ర ఆందోళనలకు కారణమవుతోంది.రానున్న రోజుల్లో మధ్య, తూర్పు, ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో మరోసారి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయినప్పటికీ, ఇలా అడపాదడపా కురిసే భారీ వర్షాలు.. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న వర్షాభావాన్ని పూర్తిగా భర్తీ చేయలేవని స్పష్టం చేస్తున్నారు. రుతుపవనాల చివరి దశలోనూ ఈ ప్రాంతీయ అసమానతలు కొనసాగే అవకాశం ఉందని అంచనా.

# చిన్నారెడ్డిని సస్పెండ్ చేయండి ఖర్గేకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఫిర్యాదు



తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, సీనియర్ నేత జి.చిన్నారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వనపర్తి ఎమ్మెల్యే టి. మేఘారెడ్డి నేరుగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఫిర్యాదు చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న చిన్నారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.శుక్రవారం న్యూఢిల్లీలో తన మద్దతుదారులతో కలిసి ఖర్గేను కలిసిన మేఘారెడ్డి.. చిన్నారెడ్డి పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడుతున్నారని వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తమ ఫిర్యాదుపై ఖర్గే సానుకూలంగా స్పందించారని, నివేదిక ఇవ్వాలని తన కార్యాలయాన్ని ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి అన్ని ఆధారాలు ఇచ్చామని, ఆ కమిటీ చిన్నారెడ్డికి షోకాజ్ నోటీసు జారీ చేసిందని వివరించారు.ఇటీవల వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో జరిగిన ఓ కార్యక్రమంలో చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి కారణమయ్యాయి. 2023 ఎన్నికల్లో డబ్బు కారణంగానే తనకు టికెట్ రాలేదని, అధిష్ఠానం, సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. పార్టీలో ఉన్నా భరించలేకపోతున్నామని, మరో జీవన్‌రెడ్డిలా తిరుగుబాటు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన పార్టీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు నోటీసులు పంపింది.ఈ పరిణామాల నేపథ్యంలో చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగించేందుకు అధిష్ఠానం నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మంత్రి కొండా సురేఖతో పాటు ఆయనపైనా చర్యలు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 23న విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక దీనిపై అధికారిక ఉత్తర్వులు వెలువడొచ్చని తెలుస్తోంది.మరోవైపు, చిన్నారెడ్డికి జారీ చేసిన షోకాజ్ నోటీసును వెనక్కి తీసుకోవాలని ఆయన మద్దతుదారులు గాంధీ భవన్ వద్ద నిరసనకు దిగారు. 48 ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తున్న చిన్నారెడ్డి క్రమశిక్షణ తప్పలేదని, వనపర్తిలో నిజమైన కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయంపైనే ఆయన మాట్లాడారని వాదించారు. ఈ పరిణామాలతో తెలంగాణ కాంగ్రెస్‌లో తలెత్తిన ఈ సంక్షోభంపై అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఆసక్తి నెలకొంది.

# మంత్రి కొండా సురేఖపై వేటుకు రంగం సిద్ధం

**కుమార్తె వ్యాఖ్యల వివాదమే ప్రధాన కారణం . సురేఖను తప్పించాలని పలువురు**

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల డిమాండ్ . సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన నుంచి వచ్చాక తుది నిర్ణయం**



తెలంగాణ మంత్రి కొండా సురేఖపై వేటు వేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆమె కుమార్తె చేసిన వ్యాఖ్యల వివాదం, పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత ఈ మేరకు అధికారిక ప్రక్రియ ప్రారంభం కానుంది.కొండా సురేఖ కుమార్తె సుస్మిత ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని అహంకారిగా అభివర్ణిస్తూ, తెలంగాణ కాంగ్రెస్‌ను 'తెలుగుదేశం కాంగ్రెస్'గా మార్చేశారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సురేఖకు షోకాజ్ నోటీసు ఇవ్వగా, తన కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమని, వాటితో తనకు సంబంధం లేదని ఆమె బదులిచ్చారు. అయితే, కుమార్తె వ్యాఖ్యలను ఖండించకపోవడం, సీఎం పాల్గొన్న కార్యక్రమాలకు గైర్హాజరు కావడం వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది.ఈ పరిణామాల మధ్య, ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాలకు చెందిన సుమారు 20 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుక్రవారం సమావేశమయ్యారు. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి, పార్టీ నుంచి తక్షణమే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఇలయ్య, ఎమ్మెల్యే వేముల వీరేశం వంటి నేతలు మాట్లాడుతూ.. పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే అంతర్గత విమర్శలపై కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే సురేఖపై చర్యలకు ఉపక్రమించినట్లు సమాచారం. ఈ నిర్ణయాన్ని అధిష్ఠానం ఇప్పటికే సీఎంకు తెలియజేసింది. సీఎం తిరిగి రాగానే గవర్నర్‌కు సిఫార్సు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం తిరిగి రానున్నారు. ఆయన వచ్చాక తుది నిర్ణయం తీసుకుంటారు.

# తెలంగాణ విద్యార్థులంటే లెక్కలేదా.. రాహుల్ గాంధీపై కేటీఆర్, కవిత ఫైర్

**విద్యార్థులపై పోలీసుల చర్యలపై రాహుల్ మౌనాన్ని ప్రశ్నించిన కేటీఆర్, కవిత**

**ఢిల్లీలో ధర్నా చేసి, తెలంగాణ ఘటనలపై స్పందించకపోవడం ద్వంద్వ వైఖరి అని విమర్శ**

**మహబూబాబాద్‌లో విద్యార్థుల గొంతు పట్టుకున్న పోలీసుల వీడియోపై ఆగ్రహం**

**రేవంత్ రెడ్డి ఇంటి వద్ద రాహుల్ ధర్నా చేయగలరా అని కేటీఆర్ నిలదీత**



తెలంగాణలో విద్యార్థులపై పోలీసుల చర్యల విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మౌనం వహించడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో విద్యార్థుల కోసం ధర్నా చేసిన రాహుల్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన తెలంగాణలో జరుగుతున్న దాడులపై స్పందించకపోవడం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని వారు ఆరోపించారు.శుక్రవారం కేటీఆర్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ రాహుల్ గాంధీ తీరును తప్పుబట్టారు. "దేశంలో రెండు రకాల భారతాలు ఉన్నాయి. ఒకచోట విద్యార్థులపై లాఠీఛార్జ్ జరిగితే రాహుల్ గాంధీ ప్రశ్నిస్తారు, ధర్నాలు చేస్తారు. కానీ, కాంగ్రెస్ పాలనలో ఉన్న తెలంగాణలో విద్యార్థులను ఈడ్చుకెళ్తూ, గొంతు పట్టుకొని హింసిస్తున్నా పట్టించుకోరు. ఢిల్లీ తరహాలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తారా లేక తెలంగాణ విద్యార్థులంటే మీకు లెక్కలేదా" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.ఇదే అంశంపై ఎమ్మెల్సీ కవిత కూడా స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 19న మహబూబాబాద్‌లో పాలిటెక్నిక్ విద్యార్థి గొంతును ఓ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పట్టుకున్న వీడియోను ప్రస్తావిస్తూ ఆమె విమర్శలు గుప్పించారు. "ఢిల్లీ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎఫ్ఐఆర్ కోసం వెళ్లిన రాహుల్, తెలంగాణ ఘటనలపై ఎందుకు మౌనం వహిస్తున్నారు ఇక్కడి విద్యార్థులను నేరస్థుల్లా చూస్తున్నారు. ఢిల్లీకి మీ ఆవేశం, తెలంగాణకు మీ మౌనం.. విద్యార్థులు మీ నుంచి ఇంతకంటే మెరుగైన తీరును ఆశిస్తున్నారు" అని కవిత అన్నారు.

# మంత్రులు, ఎంపీలతో జనసేన కమిటీ స్థానిక ఎన్నికలే లక్ష్యం

**స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన ప్రత్యేక దృష్టి . 14 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

**ఎన్నికల వ్యూహాలు, మార్గదర్శకాల రూపకల్పన బాధ్యత . కమిటీలో మంత్రి దుర్గేష్, ఎంపీ బాలశౌరికి చోటు**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను జనసేన పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. ఈ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, మార్గదర్శకాలను రూపొం దించేందుకు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ 14 మంది సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం అమరావతి నుంచి ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు.ఈ కమిటీలో రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఎంపీ వల్లభనేని బాలశౌరి వంటి కీలక నేతలకు చోటు కల్పించారు. వీరితో పాటు ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, దేవ వరప్రసాద్, సి.హెచ్. వంశీకృష్ణ యాదవ్, లోకం మాధవి, పాట్సమట్ల ధర్మరాజు సభ్యులుగా నియమితులయ్యారు.వీరితో పాటు ఎంఎస్ఎంఈ చైర్మన్ టి. శివశంకర్, చిలకం మధుసూదన్ రెడ్డి, కోటికలపూడి గోవిందరావు, సామినేని ఉదయభాను, యనమల భాస్కర్, కోరికాన రవికుమార్‌లను కమిటీలో సభ్యులుగా నియమించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాల ఖరారు వంటి కీలక బాధ్యతలను ఈ కమిటీ పర్యవేక్షించనుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
ఆదివారం 23 - 08 - 2026

## రాత్రంతా ఉంచిన పాల గిన్నెను 2 నిమిషాల్లో ఎలా శుభ్రం చేయాలో మీకు తెలుసా



రాత్రంతా బయట ఉంచిన పాల గిన్నెను శుభ్రం చేయడం నిజంగా కష్టమే. పాలు విరిగిపోయినప్పుడు లేదా పాలతో గిన్నెలో అలాగే ఉంచినప్పుడు పాలకు సంబంధించిన మీగడ గిన్నెకు గట్టిగా అతుక్కుపోతుంది. సాధారణంగా కడగడం చాలా కష్టం. అయితే, ఈ మరకలను సులభంగా తొలగించగల కొన్ని ఇంటి నివారణలు ఉన్నాయి.

**1. వేడి నీరు, బేకింగ్ సోడా :** ముందుగా గిన్నెలో వేడి నీటిని పోసి కాసేపు నాననివ్వండి. తరువాత 1 టీస్పూన్ బేకింగ్ సోడా చల్లుకోండి. కొద్దిసేపు ఆగి స్పాంజ్ లేదా గట్టి బ్రష్ తో రుద్దండి. ఇది ఎండిన పాలు సులభంగా బయటకు రావడానికి సహాయపడుతుంది.

**2**. నిమ్మరసం లేదా వెనిగర్ ఉపయోగించడం నిమ్మరసం లేదా తెల్ల వెనిగర్ సహజ ఆమ్లంగా పనిచేస్తుంది. ఇది పాల ప్రోటీన్ పొరపై బాగా పనిచేస్తుంది. గిన్నెలో నిమ్మరసం లేదా వెనిగర్ పోసి 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత స్క్రబ్ చేసి శుభ్రం చేసుకోండి.

**3**. ఉప్పు, వేడి నీరు ఒక సహజ స్క్రబ్బర్. గోరువెచ్చని నీటితో కొంచెం ఉప్పు కలిపి, ఆ నీటితో గిన్నెను నానబెట్టండి. తర్వాత ఎండిన పాలను రుద్దండి.

**4**. ఒక గిన్నెలో కొంచెం డిష్ వాషింగ్ లిక్విడ్, వేడి నీటిని పోసి రాత్రంతా నానబెట్టినట్లయితే, ఉదయం సులభంగా కడగవచ్చు. పాల వాసనను కూడా తొలగిస్తుంది.

**5**. పాత టూత్ బ్రష్ లేదా స్పాంజ్ ఉపయోగించండి . మీ చేతులు చేరలేని మూలల్లో పాత టూత్ బ్రష్ ఉపయోగించండి. ఇది మూలలకు అంటుకున్న ఎండిన పాలను తొలగించడానికి కూడా సహాయపడుతుంది. కడిగిన తర్వాత పూర్తిగా ఆరబెట్టండి. లేకుంటే వాసన అలాగే ఉండవచ్చు. రాత్రిపూట పాల పాత్రను బాగా కడిగితే తర్వాత ఎలాంటి సమస్యలు ఉండవు. పాలను స్టీల్ లేదా గాజు పాత్రలో నిల్వ చేయడం వల్ల శుభ్రం చేయడం సులభం. ఎండిన పాల గిన్నెను రాత్రంతా శుభ్రం చేయడం మొదట్లో కష్టంగా అనిపించవచ్చు. కానీ పైన పేర్కొన్న చిట్కాలను పాటిస్తే అది సులభం అవుతుంది. మీకు కావలసిందల్లా కొంచెం ఓపిక, సరైన విధానం. మీరు క్రమం తప్పకుండా శుభ్రపరచడం కొనసాగిస్తే, భవిష్యత్తులో మీరు అలాంటి సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.

## కష్టాలతో విసిగిపోయారా.. నిజంగా జీవితాన్ని గెలవాలంటే ఇలా మారి చూపించండి




జీవితంలో ఎత్తు పల్లాలు అనివార్యం. అవి మనల్ని బలపరిచే మెట్ల వంటివి. వైఫల్యాలను సవాళ్లుగా, విజయాలను ప్రోత్సాహంగా భావించండి. సానుకూల దృక్పథం, కృషి, సహనంతో జీవిత నిచ్చెనను ఎక్కండి. ప్రతి అడుగు మీకు కొత్త గమ్యాన్ని చూపిస్తుంది. ఈ ఎత్తు పల్లాలను స్వీకరించి, మీ జీవితాన్ని విజయవంతంగా, సంతోషంగా మార్చుకోండి. ఇందుకు ఈ సీక్రెట్ టిప్స్ మీకు ఉపయోగపడతాయి. జీవితం ఒక సుదీర్ఘ ప్రయాణం, ఇందులో ఎత్తు పల్లాలు సహజం. విజయాలు, వైఫల్యాలు, సంతోషాలు, బాధలు ఈ ప్రయాణంలో భాగమే. ఈ ఎత్తు పల్లాలు జీవిత మెట్లపై మనం ఎక్కే మెట్ల వంటివి. ప్రతి అడుగు మనల్ని కొత్త అనుభవాల వైపు, బలమైన వ్యక్తిత్వం వైపు నడిపిస్తుంది. జీవితంలోని ఈ ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో ఎలా స్వీకరించాలో, అవి మనల్ని ఎలా ఉన్నతంగా నిలబెడతాయో తెలుసుకుందాం.జీవితంలో ప్రతి వ్యక్తి విజయాలను, వైఫల్యాలను ఎదుర్కొంటాడు. విజయం మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపితే, వైఫల్యం ఓపికను, సహనాన్ని నేర్పిస్తుంది. ఈ రెండూ లేకపోతే జీవితం రుచిహీనంగా మారుతుంది. ఒక విజయవంతమైన వ్యక్తి కథను చూస్తే, దాని వెనుక అనేక వైఫల్యాలు, సవాళ్లు దాగి ఉంటాయి. ఉదాహరణకు, థామస్ ఎడిసన్ వేల సార్లు విఫలమైన తర్వాతే బల్బును కనుగొన్నాడు. వైఫల్యం అతన్ని ఆపలేదు, బదులుగా కొత్త మార్గాలను చూపించింది.వైఫల్యాన్ని చాలామంది ప్రతికూలంగా చూస్తారు. కానీ, వైఫల్యం అనేది కొత్త పాఠాలను నేర్చుకునే అవకాశం. ఇది మన బలహీనతలను తెలియజేస్తుంది, మనలో మెరుగైన వ్యక్తిని తీర్చిదిద్దుతుంది. ఒక పరీక్షలో విఫలమైన విద్యార్థి మరింత కష్టపడి, తన లోపాలను సరిదిద్దుకుని విజయం సాధిస్తాడు. అదే విధంగా, వ్యాపారంలో నష్టపోయిన వ్యక్తి కొత్త వ్యూహాలతో మరింత బలంగా తిరిగి వస్తాడు. వైఫల్యం మనల్ని నిరాశపరచడానికి కాదు, మనల్ని మరింత దృఢంగా నిలబెట్టడానికి.విజయం అనేది కష్టపడిన వారికి లభించే బహుమతి. ఇది మనలో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. అయితే, విజయం శాశ్వతం కాదు. దానిని నిలబెట్టుకోవడానికి నిరంతర కృషి, నేర్చుకునే తత్వం అవసరం. ఒక విజయవంతమైన వ్యక్తి తన విజయాన్ని గర్వంగా భావించకుండా, దానిని మరింత ఎదగడానికి ఒక మెట్టుగా భావించాలి. ఉదాహరణకు, ఒక క్రీడాకారుడు ఒక పోటీలో గెలిచిన తర్వాత మరింత కష్టపడి, కొత్త లక్ష్యాలను సాధిస్తాడు.జీవితంలో ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో స్వీకరించడం చాలా ముఖ్యం. ఈ క్రింది చిట్కాలు ఈ ప్రయాణంలో సహాయపడతాయి. ప్రతి అనుభవం ఒక పాఠంగా భావించండి. వైఫల్యం వచ్చినప్పుడు నిరాశ చెందకుండా, దాని నుండి నేర్చుకోండి. చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకోండి. ప్రతి లక్ష్య సాధన మీకు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. విజయం రాత్రికి రాత్రి సాధ్యం కాదు. సహనంతో, క్రమశిక్షణతో ముందుకు సాగండి. కుటుంబం, స్నేహితులు, గురువుల మద్దతు తీసుకోండి. వారి సలహాలు, ప్రోత్సాహం మీ బలాన్ని పెంచుతాయి. ఒత్తిడిని తగ్గించడానికి ధ్యానం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి.జీవితం అనేది ఒక నిచ్చెన లాంటిది. ప్రతి ఎత్తు, ప్రతి పల్లం ఒక మెట్టు. ఈ మెట్లను ఎక్కడానికి ధైర్యం, సహనం, నమ్మకం అవసరం. ఒక మెట్టు జారినా, మరో మెట్టును గట్టిగా పట్టుకోవడం నేర్చుకోవాలి. ప్రతి అడుగు మనల్ని ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి నష్టాలను ఎదుర్కొని, కొత్త వ్యూహాలతో మళ్లీ విజయం సాధించాడు. అదే విధంగా, ఒక విద్యార్థి పరీక్షలో విఫలమై, మరింత కష్టపడి ఉత్తీర్ణత సాధించాడు. ఈ కథలు మనకు ఒకటే చెబుతాయి. మనం ఆగిపోకపోతే ఎత్తు పల్లాలు మనల్ని ఆపలేవు

## ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో తెలుసా దీని గురించి మీరెప్పుడైనా ఆలోచించారా




నిత్య జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగమైపోయింది. దీని వాడకాన్ని మనం తగ్గించలేకపోతున్నాం. ఆహార వినియోగం, నిల్వ నుంచి ప్రతి దశలో ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నాం. అంతేకాదు మనం ప్లాస్టిక్ వాడిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నాం కూడా. అయితే మన చుట్టూ ఉన్న జంతువులు తెలియకుండానే ఈ కవర్లను తిని.. ప్లాస్టిక్ ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనేది కాదనలేని సత్యం. అయినప్పటికీ మనం నిత్య జీవితంలో దాని వాడకాన్ని తగ్గించలేకపోతున్నాం. మనం ఆహార వినియోగం, నిల్వ నుంచి ప్రతి దశలో ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నాం. అంతేకాదు మనం ప్లాస్టిక్ వాడిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నాం కూడా. అయితే మన చుట్టూ ఉన్న జంతువులు తెలియకుండానే ఈ కవర్లను తిని ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇందులో ఆవుల సంఖ్య అత్యధికం. ఇది ఇప్పటి సమస్య కాదు.. ఈ సమస్య చాలా సంవత్సరాలుగా ఆవుల పాలిట శాపంగా మారింది. ఆవులు ప్లాస్టిక్ తినడం మంచిది కాదని అందరికీ తెలుసు. కానీ వాటిని ఎలా నిరోధించాలో? ఆవులకు ఎలాంటి ప్రమాదాన్ని కలిగిస్తుందో? చాలా మందికి అవగాహన లేకపోవడం దురదృష్టకరం. ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో ఇక్కడ తెలుసుకుందాం.. నేటికీ ప్లాస్టిక్ అనేక పశువుల మరణాలకు కారణమవుతోంది. మేత మేసే సమయంలో ఆవులు రోడ్లపై పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తినే ధోరణి పెరుగుతోంది. ప్లాస్టిక్ తినడం వల్ల చనిపోయిన జంతువుల కళేబరాలను కాకులు, గద్దలు కూడా ముట్టుకోవు. అంతేకాకుండా ఆవులను ప్లాస్టిక్ తినవద్దని మనం చెప్పలేం. వాటికి మానవ భాష అర్థంకాదు. అయితే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా మనం ఈ సమస్యను నివారించవచ్చు. మనం వీలైనంత వరకు ప్లాస్టిక్‌లోని ఆహారాన్ని తినాలి. జంతువులకు ఆహారంగా వాటిని పారవేయడం మానేయాలి. అప్పుడే ఇలాంటి సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించవచ్చు. ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందంటే..? కడుపులో ప్లాస్టిక్‌లు జీర్ణం కావు. దీనివల్ల పశువులు చనిపోతాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం వల్ల చనిపోయే జంతువులలో, ఆవుల సంఖ్య మరింత ఎక్కువ. ఆవుల దవడల నిర్మాణం వాటికి ఏమి తింటున్నాయో తెలియదని విధంగా ఉంటుంది. అవి ఆహారాన్ని నమిలినప్పటికీ, వాటి పెదవులు వ్యర్థాలను గుర్తించేంత సున్నితంగా ఉండవు. దీని కారణంగా ఆవులు ప్లాస్టిక్‌ను తింటున్న విషయాన్ని అవి గ్రహించలేవు. పైగా వాటికి వాంతులు చేసుకోవడం రాదు. దీంతో ఆవుల కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి ఇతర ఆహారాన్ని తినడానికి వీలు లేకుండా ఉంటుంది. ప్లాస్టిక్ మాత్రమే కాదు చనిపోయిన ఆవుల కడుపులో పదునైన ఇనుప ముక్కలు, మేకులు కూడా కనిపిస్తాయి. ఇటువంటి లోహ వ్యర్థాలు ఆవుల కడుపు, ప్రేగులలోకి ప్రవేశించి వాటి ప్రాణాలను హరిస్తున్నాయి.

## సైలెంట్ కిల్లర్ ప్రాణాలు తీస్తుంది వేసవిలో మీ గుండె జర భద్రం ఎందుకంటే



శీతాకాలంలోనే కాదు, వేసవిలో కూడా గుండె ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.. గుండెపోటు ప్రమాదం వేసవిలో ఎంత ఉంటుందో శీతాకాలంలో కూడా అంతే ఉంటుంది. కాబట్టి, ఇప్పటికే గుండె రోగులుగా ఉన్నవారు వేసవిలో కూడా తమ గుండె ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వేసవిలో గుండెపై ఎక్కువ ఒత్తిడి కలిగేలా ఎలాంటి పనులు చేయకూడదు.. ఇది కాకుండా, వేసవిలో గుండెపోటు కేసులు.. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇంకా ఏమి చేయాలి.. నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండి కష్టపడి పనిచేసే వారికి గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.. చిన్న నిర్లక్ష్యం కారణంగా మిమ్మల్ని ఆసుపత్రిలో చేర్చే ప్రమాదం ఉంది. అందువల్ల, వేసవితోపాటు శీతాకాలంలో గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. వేసవిలో మీ ఆహారం, జీవనశైలిలో స్వల్ప మార్పులు చేయడం ద్వారా, మీరు మీ హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. శీతాకాలంలో గుండె ధమనులు ప్రభావితమైనట్లే, వేసవిలో కూడా అవే ప్రభావితమవుతాయి. రెండింటికీ కారణాలు ఖచ్చితంగా భిన్నంగా ఉన్నప్పటికీ.. గుండె సమస్యలు మాత్రం పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.. కాబట్టి, వేసవిలో కూడా గుండె ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని సూచిస్తున్నారు.వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండటం గుండె ఆరోగ్యానికి మంచిది కాదని సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సునీల్ కత్యాల్ అంటున్నారు. ఇది మీ శరీరాన్ని వేడి చేస్తుంది.. ఈ పరిస్థితుల్లో శరీరాన్ని చల్లగా ఉంచడానికి, శరీరంలోని అన్ని భాగాలకు రక్తాన్ని సరఫరా చేయడానికి గుండె ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. అంటే గుండె వేగంగా కొట్టుకుటుంది.. దీనివల్ల గుండెపై మరింత భారం పెరుగుతుంది. ఇది కాకుండా, మీరు ఎక్కువగా పని చేస్తే, మీకు చెమట ఎక్కువగా పడుతుంది.. దీంతో మీరు డీహైడ్రేషన్ బాధితుడిగా కూడా మారవచ్చు. అలాంటి పరిస్థితులలో గుండెపై ఒత్తిడి కూడా పెరుగుతుంది. దీని కారణంగా, గుండె రోగులకు ఆంజినా (ఛాతీలో నొప్పి, ఒత్తిడి లేదా బిగుతుగా అనిపించే అనుభూతి), గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల, మీ శరీరం వేడెక్కకుండా కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ఎక్కువ వ్యాయామం లేదా పని చేయడం ప్రమాదకరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.వేసవిలో మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం ద్వారా మంచి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. దీని కోసం, ఎక్కువసేపు ఎండలో ఉండకండి.. మీ ఆహారాన్ని మార్చుకోండి. వేసవిలో చాలా తేలికైన, సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలి. ఆహారంలో ఎక్కువ ద్రవ పదార్థాలు ఉండాలి. కాలానుగుణ పండ్లను తినడం ద్వారా కూడా మీరు హైడ్రేటెడ్‌గా ఉండగలరు. దీనితో పాటు, ఎండాకాలంలో మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి.. మద్యం %-% పొగాకు కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఎండలో చల్లగా ఉండటానికి ప్రయత్నించండి. దీనితో పాటు, ఒత్తిడికి దూరంగా ఉండండి. కొన్ని సందర్భాల్లో ఛాతీలో అసౌకర్యం, నొప్పి.. తీవ్ర అలసట.. లాంటివి గమనిస్తే వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి..

## అరటి కాండంలో దాగిన ఆరోగ్య రహస్యం.. కిడ్నీ వ్యాధులున్న వారికి ఇది దివ్యౌషధం



అరటి కాండం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణ, రక్తపోటు నియంత్రణకు అద్భుతమైన ఆహారం. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ కలిగి వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం ఎంతో ప్రయోజనకరం. మొండి వ్యాధులను సైతం తరిమికొట్టేయగల శక్తి దీనికుంది. పలు రకాల ఆరోగ్య సమస్యలకు దీంతో చెక్ పెట్టేయొచ్చు. ఏ సమస్యలకు ఇది ఎలా పనిచేస్తుందో తెలుసుకుందాం.. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహజంగా దొరికే ఆహార పదార్థాలు కీలక పాత్ర పోషిస్తాయి. అరటి కాండం అటువంటి ఆరోగ్య గని. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉన్న ఈ పదార్థం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణకు అద్భుతంగా తోడ్పడుతుంది. సులభంగా లభించే ఈ ఆహారాన్ని రోజువారీ జీవనంలో చేర్చి శరీరాన్ని ఉత్తేజపరుచుకోండి.

### పోషక విలువలు

అరటి కాండం నీటి శాతం (95%) ఎక్కువగా కలిగి తక్కువ కేలరీలు (100 గ్రా.కు 30 కేలరీలు) అందిస్తుంది. ఫైబర్ (1.5-2 గ్రా./100 గ్రా.), పొటాషియం (300-400 మి.గ్రా.), విటమిన్ బి6, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. యాంటీఆక్సిడెంట్స్, ఖనిజాలు కలిగి శరీర ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

### జీర్ణక్రియకు సహాయం

అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నివారిస్తుంది. గట్ బ్యాక్టీరియా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

### మూత్రపిండాల ఆరోగ్యం

పొటాషియం, నీటి శాతం అధికంగా ఉండటం మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. కిడ్నీ స్టోన్స్ నివారణకు సహాయపడుతుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. మూత్ర మార్గ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రసం రూపంలో తీసుకోవడం ఈ ప్రయోజనాలను పెంచుతుంది.

### బరువు నిర్వహణ

తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగి బరువు తగ్గడానికి అనువైనది. ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది. ఆహారంలో సలాడ్‌గా, కూరగా చేర్చడం ప్రయోజనకరం.


### రక్తపోటు నియంత్రణ

పొటాషియం రక్త నాళాలను సడలించి రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. యాంటీఆక్సిడెంట్స్ శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. రోజువారీ తీసుకోవడం హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తుంది.

### ఉపయోగించే విధానాలు

అరటి కాండాన్ని కూరగా, సలాడ్‌గా, రసంగా తీసుకోవచ్చు. రసం తయారీకి కాండాన్ని సన్నగా తరిగి, నీటితో కలిపి జ్యూసర్‌లో వేయండి. కొద్దిగా నిమ్మరసం, ఉప్పు కలపడం రుచిని పెంచుతుంది. కూరలో ఉల్లిపాయలు, మసాలాలతో కలిపి వండవచ్చు.

## వామ్మో ఏనుగు కలలో కనిపించిందా త్వరలో మీకు జరిగేది ఇదేనట



సాధారణంగానే మనందరికీ కలలు రావటం సహజం. అయితే, కొందరికీ కలలో పర్వతాలు .. నదులు .. అడవులు .. జంతువులు కనిపిస్తుంటాయి. అలాంటి కలల్లో అప్పుడప్పుడు పులులు .. సింహాలు, ఏనుగులు కూడా కనిపిస్తుంటాయి. అలాంటి జంతువులు కలలో కనిపించినప్పుడు సాధారణంగానే భయపడుతుంటారు. కొందరు ఆ కలను మరుసటి రోజు ఉదయం ఇతరులతో పంచుకుంటారు. మరికొందరు ఎదుటివారికి చెబితే ఏం జరుగుతుందోననే ఆందోళనకి లోనవుతుంటారు. అయితే కలలో ఏనుగు కనిపిస్తే ఏమౌతుందో తెలుసా..? స్వప్న శాస్త్రం ప్రకారం, కలలు అనేది కొన్ని సంకేతాలను తెలియజేస్తాని చెబుతారు. ఆయా కల ఆధారంగా మంచి, చెడు అంచనా వేస్తారు. కొందరికి కలలో ఏనుగు తరచుగా కనిపిస్తుంది. అయితే మీకు కలలో ఏనుగు వస్తే, మీ దశ తిరగనుందని అర్థం అంటున్నారు జ్యోతిశాస్త్ర నిపుణులు. మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు. స్వప్న శాస్త్రం ప్రకారం, కలలు అనేది కొన్ని సంకేతాలను తెలియజేస్తాని చెబుతారు. ఆయా కల ఆధారంగా మంచి, చెడు అంచనా వేస్తారు. కొందరికి కలలో ఏనుగు తరచుగా కనిపిస్తుంది. అయితే మీకు కలలో ఏనుగు వస్తే, మీ దశ తిరగనుందని అర్థం అంటున్నారు జ్యోతిశాస్త్ర నిపుణులు. మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు.కలలో ఏనుగు కనిపించటంతో ఏదో విధంగా మీకు ధనలాభం గోచరిస్తుందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి కలలు రావటం అంటే మీరు త్వరగా ధనవంతులు కాబోతున్నారని సంకేతం అంటున్నారు. లేదా మీకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవని ముందుగా మీకు అందుతున్న శుభ సంకేతం అంటున్నారు. కలలో ఏనుగు కనిపించటంతో ఏదో విధంగా మీకు ధనలాభం గోచరిస్తుందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి కలలు రావటం అంటే మీరు త్వరగా ధనవంతులు కాబోతున్నారని సంకేతం అంటున్నారు. లేదా మీకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవని ముందుగా మీకు అందుతున్న శుభ సంకేతం అంటున్నారు.కలలో ఏనుగు కనిపిస్తే మంచిదేనని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏనుగు కుంభస్థలం .. లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతారు. అందువలన కలలో ఏనుగు దర్శనం వలన సంపదలు లభిస్తాయని అంటారు. ఏనుగును దర్శించుకోవడం వలన దారిద్ర్యం .. దుఃఖం దూరమవుతాయని జ్యోతిశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. కలలో ఏనుగు కనిపిస్తే మంచిదేనని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏనుగు కుంభస్థలం .. లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతారు. అందువలన కలలో ఏనుగు దర్శనం వలన సంపదలు లభిస్తాయని అంటారు. ఏనుగును దర్శించుకోవడం వలన దారిద్ర్యం .. దుఃఖం దూరమవుతాయని జ్యోతిశాస్త్ర నిపుణులు చెబుతున్నారు.కలలో ఏనుగు కనిపించటం వల్ల వారి జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని అంటున్నారు. వారికి జీవితలో అదృష్టం, ఐశ్వర్యం చేకూరతాయని నమ్ముతారు. అంతేకాదు. ఆ సాక్ష్యాత్తు ఆ వినాయకుడి ముఖం కూడా ఏనుగు. అందుకే కలలో ఏనుగు కనిపిస్తే అదృష్టంగా చెబుతారు. కలలో ఏనుగు కనిపించటం వల్ల వారి జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని అంటున్నారు. వారికి జీవితలో అదృష్టం, ఐశ్వర్యం చేకూరతాయని నమ్ముతారు. అంతేకాదు.. ఏనుగును గజరాజు అంటారు. ఆ సాక్ష్యాత్తు ఆ వినాయకుడి ముఖం కూడా ఏనుగు. అందుకే కలలో ఏనుగు కనిపిస్తే అదృష్టంగా చెబుతారు. అంతేకాదు.. ఆయా పుణ్య క్షేత్రాల్లో గజ వాహనంగా ఏనుగులు భగవంతుడి సేవలో తరిస్తుంటాయి. గజ ముఖంతోనే వినాయకుడు తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు .. అందరి విఘ్నాలను తొలగిస్తూ ఉంటాడు. అలాంటి ఏనుగును కలలోనే కాదు .. బయట చూసినా ఆ ఇంటిల్లిపాదికి మంచి జరుగుతుందని నమ్ముతారు. అంతేకాదు.. ఆయా పుణ్య క్షేత్రాల్లో గజ వాహనంగా ఏనుగులు భగవంతుడి సేవలో తరిస్తుం టాయి. గజ ముఖంతోనే వినాయకుడు తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు .. అందరి విఘ్నాలను తొలగిస్తూ ఉంటాడు. అలాంటి ఏనుగును కలలోనే కాదు. బయట చూసినా ఆ ఇంటిల్లిపాదికి మంచి జరుగుతుందని నమ్ముతారు.వామ్మో.. ఏనుగు కలలో కనిపించిందా..? త్వరలో మీకు జరిగేది ఇదేనట..!

వార్త వేకువ

ఆదివారం 23 - 08 - 2026

# చిత్ర పరిశ్రమలో విషాదం..
# దిగ్గజ నటి 'షావుకారు జానకి' కన్నుమూత!



భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసిన అలనాటి ప్రముఖ సీనియర్ నటి 'షావుకారు' జానకి (94) తుదిశ్వాస విడిచారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రిలో డిసెంబర్ 12, 1931న జన్మించిన శంకరమంచి జానకి (అసలు పేరు) రంగస్థల నటిగా తన కళా జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత రేడియో నాటికల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె, 1950లో ఎన్టీఆర్ సరసన విడుదలైన సరికొత్త సంచలన చిత్రం 'షావుకారు' ద్వారా వెండితెరకు పరిచయమయ్యారు. ఆ మొదటి చిత్రంతోనే ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా కావడంతో, ఆ సినిమా పేరే ఆమె ఇంటి పేరుగా మారిపోయింది. దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా సాగిన ఆమె అసాధారణ సినీ ప్రయాణంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సుమారు 400లకు పైగా చిత్రాల్లో నటించి రికార్డు సృష్టించారు. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.

# మగబిడ్డ పుట్టాడు..
# 'కేరింత' హీరోయిన్ పోస్ట్ వైరల్



తెలుగులో 'కేరింత' అనే సినిమాలో హీరోయిన్‌గా చేసిన సుకృతి తల్లయింది. మగబిడ్డకు జన్మనిచ్చిన విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ మేరకు ఓ ఫొటోని కూడా పోస్ట్ చేసింది. ఈ క్రమంలోనే పలువురు నెటిజన్లు ఈమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఢిల్లీకి చెందిన సుకృతి అంబటి.. చదువుకుంటున్న టైంలో డ్యాన్స్, యాక్టింగ్‌లోనూ ఆసక్తి చూపించేది. అలా దిల్ రాజు నిర్మించిన 'కేరింత'లో భావన పాత్ర కోసం ఎంపికైంది. ఈ మూవీ హిట్ అయినా సరే అవకాశాలు రాలేదో ఆసక్తి లేదో తెలియదు గానీ మరో మూవీ చేయలేదు. యాక్టింగ్ కెరీర్ పక్కనబెట్టేసింది. ఇక నాలుగేళ్ల క్రితం అక్షయ్ సింగ్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. గత కొన్నాళ్లుగా ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూ వచ్చిన సుకృతి.. ఈ ఏడాది ఏప్రిల్‌లో తను ప్రెగ్నెన్సీతో ఉన్న సంగతి బయటపెట్టింది. ఇప్పుడు తనకు మగబిడ్డ పుట్టాడని చెప్పుకొచ్చింది.

## బాలీవుడ్ ఎంట్రీపై భాగ్యశ్రీ బోర్సేకు షాక్..
## ఆ వార్తల్లో నిజం లేదంటూ క్లారిటీ!

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది.






# బాక్సాఫీస్ వద్ద 'డీసీ' జోరు..
# రూ.100 కోట్ల క్లబ్‌లోకి
# లోకేష్ కనగరాజ్ సినిమా!

టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' (ఊజ) సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314